# చిరుధాన్యాలు

**1. జొన్న**

**మేలైన రకాలు:**

**ఖరీఫ్‌కు అనువైనవి:** సి.యస్.వి - 1, పాలెం -2, సి.యస్.వి-10, సి.యస్.వి - 11, సి.యస్.వి-13, సి.యస్.వి-15, శ్రీశైల.



**శ్రీశైలం.**

**హైబ్రిడ్ రకాలు:** సి.యస్.హెచ్-10, సి.యస్.హెచ్-11, సి.యస్.హెచ్-14, సి.యస్.హెచ్-16, సి.యస్.హెచ్-18, సి.యస్.హెచ్-21.

**రబీకి అనువైనవి :** యన్.టి.జె-2, యన్.టి.జె-4,







సి.యస్.వి-216,ఆర్, సి.యస్.వి-14,ఆర్; యమ్-35-1, కిన్నెర.

**హైబ్రిడ్ రకాలు:** సి.యస్.హెచ్-15ఆర్, సి.యస్.హెచ్-16.

**వరి పంట తర్వాత వేసుకోవడానికి అనువైన జొన్న రకాలు :** సి.యన్.హెచ్ -13ఆర్, సి.యన్.హెచ్-15ఆర్, సి.యస్.హెచ్-16.

**విత్తుకాలం:** ఖరీఫ్ లో జూన్ మొదటివారం నుండి జూలై రెండవ వారం వరకు, రబి లో సెప్టంబరు రెండవ పక్షము నుండి అక్టోబరు చివరి వారం దాకా.

**విత్తన మోతాదు :** 8-10 కేజిలు/హెక్టారుకు

**విత్తన శుద్ధి:** థయోమిథాగ్జమ్ 3గ్రా॥ మందును కేజి విత్తనానికి చొప్పున కలిపి తర్వాత థైరమ్/కాప్టన్ 3గ్రా మందును కేజి విత్తనానికి కలపాలి.

**ఎరువులు:** పశువుల ఎరువు - 10 టన్నులు/హెక్టారుకు తేలిక నేలల్లో వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతానికి దుక్కిలో 30 కిలోల నత్రజని, 40 కిలోల మరియు 30 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులు హెక్టారుకి వేసుకోవాలి. విత్తిన 30 రోజుల తర్వాత 30 కిలోల నత్రజని ఎరువును హెక్టారుకు వేసుకోవాలి. బరువు నేలల్లో వర్షపాతం అధికంగా ఉన్న ప్రాంతానికి దుక్కిలో 40 కిలోల నత్రజని, 60 కిలోల భాస్వరము మరియు 40 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులు హెక్టారుకి వేసుకోవాలి. విత్తిన 30 రోజుల తర్వాత 40 కేజిల నత్రజని ఎరువును హెక్టారుకు వేసుకోవాలి.

**విత్తు దూరం:** 45 సెం. మీ వరుసల మధ్య దూరం, 12-15 సెం.మీ మొక్కల మధ్య దూరం ఉండేలా విత్తుకోవాలి.

**అంతర పంటలు:**

**జొన్న (రెండు వరుసలు) :** కంది (1 వరుసలు)

**జొన్న మధ్య దూరం :** 45×12-15 సెం.మీ

**కంది మధ్య దూరం :** 60×20 సెం.మీ

**కలుపు నివారణ:** పైరు విత్తిన 15-40 రోజుల మధ్య దంతితో 2 సార్లు అంతరకృషి చేయాలి.ఒక సారి కూలీలతో కలుపు మొక్కలను తీయించాలి.

**కలుపు నివారణ మందులు:** అట్రాజిన్ మందును ఒక లీటరు నీటికి 4 గ్రాముల ప్రకారం కలిపి విత్తిన 48 గం॥లోగా పిచికారి చేయాలి.

**సస్యరక్షణ చర్యలు:**

**1. పురుగుల నివారణ**

**1. మొవ్వ చంపు ఈగ:** లోతుగా దుక్కి చేయడం వలన దీని ఉధృతి కొంత వరకు తగ్గుతుంది. పంటను జూలై మొదటి పక్షంలోగా విత్తుకోవాలి. ఆలస్యంగా విత్తిన పంటలో ఎక్కువ విత్తన మోతాదు వేసుకోవాలి. విత్తనాన్ని ఇమిడక్లోప్రిడ్ 4 మి.లీ మందును ఒక కేజి విత్తనానికి కలిపి విత్తుకోవాలి. పంటలో ఈ పురుగు ఆశించినపుడు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 20 కేజిలు/ హెక్టారుకు నేలలో వేయాలి.

**కాండం తొలుచు పురుగు:** దీని నివారణకు పొలాన్ని లోతుగా దుక్కి చేసుకోవాలి. కార్బోఫ్యూరాన్ గుళికలను (3జి) విత్తిన 25 రోజుల కొకసారి, 35 రోజలకొకసారి మొక్కల మొవ్వులో వేయాలి.

**పచ్చ పురుగు (Ear Head Bug):** దీని నివారణకు కార్బరిల్ 5% లేదా మలాథియాన్ 5డి మందును హెక్టారుకు 20 కేజిల ప్రకారం కంకులపై చల్లాలి. మలాథియాన్ 50 ఇ.సి. మందును 2 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి కంకులపై పిచికారి చేయాలి.

**మసికంకి (మిడ్జ్):** దీని నివారణకు మలాథియాన్ 5డి మందును హెక్టారుకు 20 కేజిల ప్రకారం వేసుకోవాలి.

**2. తెగుళ్లు నివారణ**

**1. గింజ బూజు తెగులు:** దీని నివారణకు ప్రొపికొనజోల్ మందును 0.5 మి.లీ/ లీటరు నీటికి కలిపి పూత దశలో మరియు గింజ ఏర్పడే దశలలో వేయాలి.

**2. తేనె బంక తెగులు:** కాప్టాన్ 3 గ్రాముల మందును కేజి విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.

దీని నివారణకు ప్రొపికొనజోల్ 0.5 మి.లీ/లీటరుకు లేదా మాంకోజెబ్ 2 గ్రా/లీటరు నీటికి కలిపి పూత దశలో వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి.

**2. సజ్జ:**

**రకాలు:** ఖరీఫ్ మరియు రబీ కాలానికి

**కాంపోజిట్ రకాలు:** ఐ.సి.యమ్.వి-221, ఐ.సి.టి.పి. 8203, రాజ్ 171

**హైబ్రిడ్ రకాలు:** హెచ్.హెచ్.బి-67, ఐ.సి.యమ్.హెచ్ - 356, ఆర్.హెచ్.బి-121, పి.హెచ్.బి-3



**పి.హెచ్.బి-3**

**విత్తకాలము:** ఖరీఫ్ - జూన్ - జూలై, వేసవిలో - జనవరి

**విత్తన మోతాదు:** 4 కేజిలు / హైక్టారుకు

**విత్తన శుద్ధి:** 2% ఉప్పు ద్రావణంలో (20 గ్రా/లీటరు నీటికి) విత్తనాన్ని పది నిమిషాలు ఉంచి తేలిన విత్తనాన్ని తీసి వేయాలి. ఆరిన విత్తనాన్ని 3 గ్రాముల థైరమ్/కాప్టాన్‌తో కేజి విత్తనాన్ని కలిపి విత్తుకోవాలి.

**జీవన ఎరువులు:** అజోస్పైరిల్లమ్ బ్రాసిలెన్స్ అనే బాక్టీరియమ్‌ను సజ్జ విత్తనానికి కలిపి విత్తుకోవాలి.

**ఎరువుల వాడకం:** పశువుల ఎరువు 10 టన్నుల/హెక్టారుకు.

**ఎ) వర్షాధార పంటకు:** దుక్కిలో 30 కిలోల నత్రజని, 30కిలోల భాస్వరము మరియు 20కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులను వాడుకోవాలి. విత్తిన 30 రోజుల తర్వాత హెక్టారుకు 30 కేజీల నత్రజని ఎరువును వేయాలి.

**బి) ఆరుతడి పంటకు:** దుక్కిలో 40 కిలోల నత్రజని, 40కిలోల భాస్వరము మరియు, 30కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులను హెక్టారుకు వాడుకోవాలి. విత్తిన 30 రోజుల తర్వాత హెక్టారుకు 40 కేజీల నత్రజని ఎరువును వేయాలి.

**విత్తు దూరం:** 45 సెం.మీ వరుసల మధ్య మరియు 12-15 సెం.మీ మొక్కల మధ్య ఉండేలా విత్తుకోవాలి.

**అంతర పంటలు:** సజ్జ (రెండు వరుసలు): కంది (1 వరుస)

సజ్జ దూరం (45×12-15 సెం.మీ)

కంది దూరం (60×20 సెం.మీ)

**కలుపు నివారణ:** విత్తిన 15 రోజుల తర్వాత దంతితో రెండు సార్లు ఎడసేద్యం చేయాలి. కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నట్లయితే మరొకసారి కలుపు తీయించాలి. విత్తిన రెండు రోజులలోగా అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 800గ్రా॥ 200 లీటర్ల నీటిలో కలిపి తడినేలపై పిచికారి చేస్తే కలుపు మొక్కలు మొలకెత్తకుండా నివారిస్తుంది.

**పురుగులు నివారణ:** పంటకు హాని కలిగించు చెదలు మరియు వేరు పురుగు నివారణకు హెక్టారుకు 20 కేజీల కార్బోఫ్యూరాన్ గుళికలను చాళ్లలో విత్తిన తర్వాత వేసుకోవాలి.

**తెగుళ్ళ నివారణ:**

**1. వెర్రి తెగులు:** విత్తనాన్ని అప్రాన్ యస్.డి. 35 మందుతో 6 గ్రాములు/కిలో విత్తనానికి ప్రకారం కలపాలి. పంటపై తెగులు గమనించినపుడు తెగులు నివారణకు 2 గ్రాములు మోటలాక్సిల్ మందును లీటరు నీటికి చొప్పున కలిపి 21 రోజుల వయస్సు గల పంటపై పిచికారి చేసుకోవాలి.

**2. తేనె బంక తెగులు:** దీని నివారణకు విత్తనాన్ని 2% ఉప్పు ద్రావణంలో శుద్ధి చేసి 3 గ్రాములు థైరమ్‌ను కలిపి విత్తుకోవాలి. పైరు పూత దశలలో ఉన్నప్పుడు మాంకోజెబ్ (2.5గ్రా/లీ) లేదా కార్బండిజమ్ (1గ్రా/లీ) మందులను కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**3. రాగి :**

**రకాలు:** ఖరీఫ్ కాలానికి అనువైనవి

**ఎ) స్వల్ప కాలిక రకాలు:** (80-100 రోజులు) మారుతి, చంపావతి.

**బి) మధ్య కాలిక రకాలు:** (100-120 రోజులు) సప్తగిరి, కళ్యాణి, భారతి, గోదావరి, శ్రీచైతన్య, వకుళ.

**రబీ కాలానికి అనువైనవి:**



**వకుళ**

**ఎ) స్వల్ప కాలిక రకాలు:** మారుతి, చంపావతి.

**బి) మధ్య కాలిక రకాలు:** సప్తగిరి, కళ్యాణి, భారతి, గోదావరి, వకుళ, **హిమ (తెల్లరాగి)**



**విత్తుకాలం:** ఖరీఫ్ – జూలై ఆగష్టు

రబీ – నవంబరు – డిసెంబరు

వేసవి – జనవరి – ఫిబ్రవరి

**విత్తన మోతాదు:** 5 కేజిలు / హెక్టారుకు – నాటే పద్దతిలో వెదజల్లే పద్ధతికి – 8 కేజిలు/ హెక్టారుకు.

**విత్తన శుద్ధి:** కార్బండిజిమ్ – 2 గ్రా/కేజి విత్తనానికి లేదా మాంకోజెబ్ – 3 గ్రాములు కిలో విత్తనానికి.

**జీవన ఎరువులు:** విత్తనానికి అజోస్పైరిల్లమ్ అనే జీవన ఎరువును (25 గ్రా/ కేజి విత్తనానికి) పట్టించి విత్తడం వలన నత్రజని రసాయ ఎరువులను తగ్గించి అధిక దిగుబడులను పొందవచ్చును.

**ఎరువులు వాడకం:**

నారు మడికి (5 సెంట్ల నారుమడికి)

640 గ్రా॥ నత్రజని, 640 గ్రా॥ భాస్వరము మరియు 480 గ్రా॥ పొటాష్ ఇచ్చే ఎరువులు వేయాలి.

ప్రధాన పొలంలో విత్తే ముందుగాని, నాటే ముందుగాని పశువుల ఎరువు 10 టన్నుల హెక్టారుకు వేయాలి.

**దుక్కిలో:** 30 కిలోల నత్రజని, 40 కిలోల భాస్వరము మరియు 30 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులు హెక్టారుకు వేయాలి.

నాటిన 30 రోజులకు: 30 కేజీల నత్రజని ఎరువును హెక్టారుకు వేసుకోవాలి.

**విత్తు దూరం:** 22.5 సెం.మీ వరుసల మధ్య, 15 సెం.మీ మొక్కల మధ్య

**అంతర పంటలు:** రాగి (8 వరుసలు): కంది (రెండు వరుసలు)

రాగి మధ్య దూరం (22.5×10 సెం.మీ)

కంది మధ్య దూరం (60×20 సెం.మీ)

**కలుపు నివారణ:** నాటిన 21 రోజులకు కలుపు మొక్కలను తీసివేయాలి.

పెండిమిథాలిన్ 30% మందును లీటరు నీటికి 3 గ్రాములు ప్రకారం కలిపి నాటడానికి వారం రోజుల ముందు తడి నేలపై పిచికారి చేయాలి. 2, 4–డి సోడియం సాల్టు మందును లీటరు నీటికి కలిపి పిలకలు వేసే సమయంలో పిచికారి చేసుకోవాలి.

**సస్యరక్షణ చర్యలు:**

**పురుగులు**

1. గులాబి రంగు పురుగులు: మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.
2. పేను బంక: దీని నివారణకు డైమిథోయేట్ 2.మి.లీ లేక మోనోక్రోటోఫాస్ 1.5 మి.లీ/లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

**తెగుళ్లు:**

**1. అగ్గి తెగులు**: విత్తనాన్ని కార్బండైజిమ్ మందుతో (2 గ్రాములు/కేజి విత్తనానికి) కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.

**ఆకుమాడు తెగులు:** దీని నివారణకు మాంకోజెబ్ 2.5గ్రాములు/ లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి.

**4. కొర్ర:**

**రకాలు:** ప్రసాద్, శ్రీకృష్ణదేవరాయ, నరసింహరాయ, శ్రీలక్ష్మి, సూర్యనంది, ఎస్ఐఎ–3085.



**శ్రీకృష్ణదేవరాయ**

**విత్తుకాలం:** ఖరీఫ్ – జూలై – ఆగష్టు

రబీ - డిసెంబరు - జనవరి

**విత్తన మోతాదు:** హైక్టారుకు 5 కేజిలు

**విత్తన శుద్ధి:** కార్బండిజిమ్ 2గ్రా/కేజి విత్తనానికి

**ఎరువులు:** పశువుల ఎరువు 5 టన్నులు/హెక్టారుకు దుక్కిలో 20 కిలోల నత్రజని మరియు 30 కిలోల భాస్వరము హెక్టారుకు వాడుకోవాలి.

**విత్తే దూరం:** 25 సెం.మీ చాళ్ల మధ్య

10 సెం.మీ మొక్కలు మధ్య

**అంతర పంటలు:** కొర్ర (5 వరుసలు): కంది (ఒక వరుస)

కొర్ర మధ్య దూరం (25×10సెం.మీ)

కంది మధ్య దూరం (60×20 సెం.మీ)

**కలుపు నివారణ:** విత్తిన 30 రోజులలోపు గొర్రుతో అంతర కృషి చేసి కలుపు మొక్కలు లేకుండా చేయాలి.

**సస్యరక్షణ చర్యలు:**

**పురుగులు**

1) చెదలు మరియు వేరుపురుగు నివారణకు విత్తేటప్పుడు మలాథియాన్ 5% 20 కేజిలు పొడి మందును హెక్టారుకు చల్లాలి.

**తెగుళ్ళు**

**1. ఆకు మచ్చ తెగులు:** 2.5 గ్రాముల మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**2. వెర్రికంకి తెగులు:** మెటలాక్సిల్ మందును ఒక గ్రాము లీటరు నీటికి లేదా 2.5గ్రా మాంకోజెబ్‌ను లీటరు నీటికి కలిపి 25-30 రోజుల వయస్సు గల మొక్కలపై పిచికారి చేయాలి.

**5. సామలు**

**రకాలు:** ఓ.యల్.యమ్-20, 36, 203, కో-2

**విత్తు సమయం:** ఖరీఫ్ - జూన్-జూలై, రబీ- డిసెంబరు-జనవరి.

**విత్తన మోతాదు:** 8 కిలోలు/ హెక్టారుకు

**విత్తన శుద్ధి:** కార్బండిజిమ్ 2 గ్రా/ కేజి విత్తనానికి

**ఎరువులు:** 5 టన్నులు పశువుల ఎరువు హెక్టారుకు

**దుక్కిలో:** 20:20:20 నత్రజని, భాస్వరము, పొటాష్ కేజిలు హెక్టారుకు

**విత్తుదూరం:** 25 సెం.మీ - వరుసల మధ్య 10 సెం.మీ మొక్కలు మధ్య

**కలుపు నివారణ:** విత్తిన 40 రోజుల వరకు కలుపు మొక్కలు లేకుండా అంతర కృషి చేస్తే అధిక దిగుబడులు వస్తాయి.